వాటర్ ప్యూరిఫయర్ ప్రారంభిస్తున్న డిపో మేనేజర్ స్వాతి

రఘునాథపల్లి బస్టాండ్‌లో వాటర్ ప్యూరిఫయర్ ప్రారంభం

రఘునాథపల్లి, మే 31: పొట్లపల్లి కమల మనోహర్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫయర్‌ను జనగామ డిపో మేనేజర్ స్వాతి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం ఫౌండేషన్ వారు వేలాది రూపాయలతో వాటర్ ప్యూరిఫయర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రయాణికులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పొట్లపల్లి కళాధర్‌రావు, జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, సూపరింటెండెంట్ యాదమణిరావు, సేఫ్టీవార్డెన్ కుర్ర సురేందర్, వీరేందర్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

జఫర్‌గఢ్, మే 31 : మండలంలోని తిమ్మాపూర్‌కు చెందిన ఎర్ర మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య శనివారం వారి ఇంటికి వెళ్లి మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెంతల రాజ్‌కుమార్, కడారి శంకర్, రాజు, కుమార్ ఉన్నారు.

నిరుపేద యువతి వివాహానికి ఆర్థికసాయం

బచ్చన్నపేట, మే 31: మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన ఓ పేదింటి యువతి వివాహానికి బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక సేవా కార్యకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ ఆర్థికసాయం అందించారు. నిరుపేద కురాము శంకరమ్మ – రాములు దంపతుల కుమార్తె కల్పన వివాహానికి హాజరై రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. వధూవరులను ఆశీర్వదించారు. శ్రీనివాస్, ఇస్తారి, కురాము కనకయ్య, కురాము భాస్కర్, సత్తయ్య, రాములు, పరశురాములు, నారాయణ పాల్గొన్నారు.

షాపల్లి వాసికి పొలిటికల్ సైన్స్‌లో డాక్టరేట్

కట్ల రాజేందర్

జఫర్‌గఢ్, మే 31 : మండలంలోని షాపల్లికి చెందిన తాళ్లపల్లి నరేశ్‌కు పొలిటికల్ సైన్స్ విభాగంలో చేసిన పరిశోధనకు కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించినట్లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 'స్టేట్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ఏ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఇన్ తెలంగాణ స్టేట్' అనే అంశంపై పొలిటికల్ సైన్స్ విభాగ ప్రొఫెసర్ ఆచార్య పోరిక సమ్మూలాల్ పర్యవేక్షణలో నరేశ్ పరిశోధన చేసినట్లు ప్రొఫెసర్ రాజేందర్ తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన నరేశ్ కష్టపడి చదివి డాక్టరేట్ సాధించడంపై తల్లిదండ్రులు తాళ్లపల్లి సుశీల, స్వామి తోపాటు గ్రామస్తులు, స్నేహితులు నరేష్‌ను అభినందించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

విత్తన ప్యాకెట్లను పరిశీలిస్తున్న ఏఎస్పీ చేతన్‌నితిన్

జనగామ చౌరస్తా, మే 31: రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని ఏఎస్పీ పండేరి చేతన్‌నితిన్ హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని జేకేఎస్ అగ్రిమాల్‌లో ఏఎస్పీ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. విత్తన ప్యాకెట్లు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను మాత్రమే రైతులకు విక్రయించాలని తెలిపారు. అర్బన్ సీఐ పీ దామోదర్‌రెడ్డి, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.



సంఘమేశ్వర్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి

సంఘమేశ్వర్ సేవలు అభినందనీయం

బచ్చన్నపేట, మే 31 : సిద్దేశ్వరాలయంలో పూజారిగా పనిచేసిన సంఘమేశ్వర్ సేవలు అభినందనీయమని ఈవో చిందంవంశీ, ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి అన్నారు. ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా ఆలయ ఈవో కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఆయనకు శాలువా కప్పి, మెమెంటో బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ఓంనమఃశివాయ, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, డైరెక్టర్లు కరుణాకర్‌రెడ్డి, రాములు, వెంకటేశ్వర్లు, శివరాములు, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, సిబ్బంది భాను ప్రకాశ్‌రెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఏవో రామారావునాయక్

గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

బచ్చన్నపేట, మే 31 : అధికారులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకాధికారి రామారావునాయక్ అన్నారు. శనివారం స్థానిక రైతువేదికలో అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు గ్రామాలను పరిశుభ్రంగా తీర్చి దిద్దాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. విత్తనాల కొనుగోలు విషయంలో జాగ్రత్తలు వహించాలన్నారు. భూభారతిలో రైతుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీడీవో మల్లికార్జున్, డీటీ ఫణికిశోర్, ఏవో విద్యాకర్‌రెడ్డి, ఎస్సై హమీద్, ఏఈలు చామంతి, రంజిత్‌కుమార్, ఏపీవో కృష్ణ, ఏపీఎం నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా, చిత్రంలో డీసీపీ రాజమహేంద్రనాయక్

జనగామ చౌరస్తా, మే 31: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండేరి చేతన్ నితిన్‌తో కలిసి కలెక్టరేట్‌లో జూన్ 2వ తేదీన నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. జాతీయ జెండా ఆవిష్కరణ, సభా వేదిక, వీవీఐపీలు, వీఐపీలు, మీడియా గ్యాలరీ, అలంకరణ పనుల గురించి సంబంధిత అధికారులను ఆరా తీశారు. పోలీసుల గౌరవ వందనం, బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఆర్డీవో గోపీరామ్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్‌రావు, తహసీల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏవో మన్సూరి పాల్గొన్నారు.

సిరిపురం గార్డెన్‌లో ఏర్పాట్లు చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లి పరిధి సిరిపురం గార్డెన్‌లో జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న ఆదేశించారు. స్టేషన్ ఘన్‌పూర్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొంటారని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లోని 305 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, మున్సిపల్ పరిధిలోని 222 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇవ్వనున్నారు. మహిళా స్వయం సహాయక బృందాలకు రూ.7కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని 39మంది రైతులకు వ్యవసాయశాఖ తరపున ముఖ్య అతిథుల చేతులమీదుగా విత్తనాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకన్న

బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి

జఫర్‌గఢ్, మే 31 : రాష్ట్ర ప్రభుత్వం రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన సన్న వడ్లకు బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేశ్ డిమాండ్ చేశారు. జఫర్‌గఢ్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు తమ సన్న ధాన్యాన్ని అమ్మి నెలలు గడుస్తున్నా బోనస్ డబ్బులు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ చేయాలని, లేకుంటే రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జాఫర్, కుమార్ ఉన్నారు.

బక్రీద్‌ను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జనగామ రూరల్ సీఐ

రఘునాథపల్లి, మే 31: ముస్లింలు బక్రీద్‌ను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శనివారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రూరల్ సర్కిల్ పరిధిలోని రఘునాథపల్లి, లింగాలఘణపురం, చిల్పూర్ పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏదైనా సమస్య తలెత్తితే పోలీసులను ఆశ్రయించి పరిష్కరించుకోవాలని, గొడవలకు తావివ్వొద్దని కోరారు. మత సామరస్యానికి భంగం కలిగేలా విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

'సర్దుబాటు పేరుతో టీచర్లను తొలగించడం అన్యాయం'

జనగామ చౌరస్తా, మే 31: ప్రభుత్వ పాఠశాలల్లో సర్దుబాటు పేరుతో టీచర్లను తొలగించడం అన్యాయమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్‌రావు, వెంకటేశ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ఏటా తగ్గిపోతుందని, ఈ ఏడాది నమోదు పెంపుకోసం సమష్టిగా కృషి చేద్దామని చెప్పిన విద్యాశాఖ అధికారులు ఏకపక్షంగా సర్దుబాటు ఉత్తర్వులు జారీ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలనే తపనతో వేసవి సెలవుల్లో విద్యార్థుల నమోదు కోసం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాతాలను నిర్వహించినట్లు తెలిపారు. వీటిని నీరుగార్చేలా ప్రభుత్వం చర్యలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల నమోదు పట్టించుకోకుండానే జూన్ 13 నాటికి సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. 10 మందిలోపు విద్యార్థులకు ఒక టీచర్, 11 నుంచి 60 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉండాలని ఆదేశించడం సరికాదని తెలిపారు. అనేక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60లోపే ఉంటుందని, ఉన్న ఉపాధ్యాయులను తొలగిస్తే నాణ్యమైన విద్య ఎలా అందుతుందని, తల్లిదండ్రులకు నమ్మకం ఎలా కలుగుతుందో అధికారులు ఆలోచించాలన్నారు.

హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపం వద్ద బైఠాయించిన మండల నాయకులు

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

దేవరుప్పుల, మే 31: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజైన జూన్ 2న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక మండల అధ్యక్షుడు కత్తుల సుధాకర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద శనివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి పిలుపుమేరకు హాజరైన మండల నాయకులు మాట్లాడారు. ఉద్యమ సమయంలో మండలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నడవగా కులమతాలు, రాజకీయాలకతీతంగా హాజరై ఉద్యమించగా, అనేక మందిపై కేసులు నమోదై జైలు పాలయ్యారని తెలిపారు. వీరందరినీ గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. నియోజకవర్గ కన్వీనర్ పులిగిల్ల యాకయ్య, మండల నాయకులు పట్టా యాదగిరి, వీరన్న ఉన్నారు.

టీచర్ రాజేంద్రప్రసాద్‌కు ఘన సన్మానం

దేవరుప్పుల, మే 31: మండలంలోని మొండిచింతతండా ప్రాథమిక పాఠశాల ఎస్‌జీటీ రాయబారపు రాజేంద్ర ప్రసాద్ శనివారం ఉద్యోగ విరమణ చేయగా ప్రధానోపాధ్యాయుడు పెద్ది వీరారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారని అన్నారు. అనంతరం హనుమకొండలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో కొనసాగుతున్న టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్‌లో పాల్గొన్న రాజేంద్ర ప్రసాద్‌ను అసిస్టెంట్ కోర్స్ ఆఫీసర్ నయీంపాషా నేతృత్వంలో ఘనంగా సన్మానించారు.

రాజేంద్రప్రసాద్‌ను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

ధూమపానంతో ప్రాణాపాయం

జనగామ చౌరస్తా, మే 31: ధూమపానంతో ప్రాణాపాయమని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సుచరిత అన్నారు. శనివారం 'వరల్డ్ నో టొబాకో డే' సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణ నుంచి విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోర్టు హాల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్జి హాజరై మాట్లాడుతూ పొగాకు తాగడం వల్ల నోటిక్యాన్సర్, లివర్ క్యాన్సర్, కిడ్నీలు చెడిపోతాయని తెలిపారు. యువత సిగరెట్‌కు దూరంగా ఉండాలని సూచించారు. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా, వాకింగ్, రన్నింగ్ చేయాలన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే సందీప, ప్యారా లీగల్ వలంటీర్లు, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జి సుచరిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి సందీప

రామచంద్రాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

బచ్చన్నపేట, మే 31 : మండలంలోని రామచంద్రాపూర్‌లో వాస్విక్ ఫౌండేషన్, మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేశ్‌కుమార్, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి సహకారంతో 22మంది వైద్యుల బృందం పాల్గొని వివిధ రకాల జబ్బులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందించారు. 520 మందికి పైగా వైద్యసేవలు పొందారు. కొడవటూరు ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, బచ్చన్నపేట మాజీ సర్పంచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్ ఈ ప్రాంతంలో అందిస్తున్న సేవలపై కృతజ్ఞతలు తెలిపారు. ఆముదాల భూపాల్‌రెడ్డి, నూకల నర్సిరెడ్డి, అవినాశ్‌రెడ్డి, యాకూబ్, మహేంద్రవర్మ, చంద్రమౌళి, రవీందర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీంకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, మే 31: జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన బాలబాలికలకు 'బెస్ట్ అవైలబుల్ స్కీం' ద్వారా ప్రైవేట్ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం ఒకటో తరగతి, ఐదో తరగతిలో ప్రవేశం కల్పించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బీ విక్రమ్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జూన్ 16వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒకటో తరగతిలో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు 2019, జూన్ 1 నుంచి 2020, మే 31 తేదీల మధ్య జన్మించి ఉండాలని, ఐదో తరగతిలో ప్రవేశం పొందాలనుకునేవారు 2015, జూన్ 1 నుంచి 2016, మే 31 తేదీల మధ్య జన్మించి ఉండాలని వివరించారు. కుటుంబంలో ఒక విద్యార్థి లేదా విద్యార్థినికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1లక్షా 50వేలలోపు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2లక్షల్లోపు ఉండాలని పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్/ మున్సిపల్ బోర్డు/ తహసీల్దార్ కార్యాలయం నుంచి విద్యార్థులు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం పొంది ఉండాలని తెలిపారు. తెలుపు రేషన్‌కార్డు, విద్యార్థి ఆధార్ కార్డు, మీసేవా ద్వారా పొందిన కులం, ఆదాయం, నివాసం ధ్రువీకరణ పత్రాల ఒరిజినల్స్, జిరాక్స్‌ల తోపాటు మూడు కలర్ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, గత ఏడాది విద్యార్థి చదువుకున్న పాఠశాల నుంచి పొందిన మార్కుల జాబితా కలిగి ఉండాలని తెలిపారు. కలెక్టరేట్‌లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయం నుంచి దరఖాస్తు పత్రాలను పొందడంతోపాటు సంబంధిత అర్హత ధ్రువీకరణ పత్రాను జతపరిచి, అదే కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలని పేర్కొన్నారు. విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్ (శివునిపల్లి) సెయింట్ థామస్ స్కూల్ (డే స్కాలర్/ రెసిడెన్షియల్), పాలకుర్తి సిద్ధార్థ విద్యాలయం (డే స్కాలర్), కడవెండి (దేవరుప్పుల) జాన్ బిట్రో హైస్కూల్ (డే స్కాలర్), నిడిగొండ (రఘునాథపల్లి) సెయింట్ పీటర్ ఫౌండేషన్ హైస్కూల్ (డే స్కాలర్/ రెసిడెన్షియల్), జనగామ శ్రీఅరబిందో హైస్కూల్ (డే స్కాలర్) పాఠశాలలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

జూన్ 3 నుంచి రెవెన్యూ సదస్సులు

దేవరుప్పుల, మే 31: భూ భారతి చట్టం–2025 అమలులో భాగంగా జూన్ 3వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. నిర్ణయించిన రోజుల్లో రెవెన్యూ అధికారులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్ర 4 గంటల వరకు అందుబాటులో ఉండనున్నారు. భూ యజమానులు, రైతులు తమ భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉన్నా, భూమి ఉండి రికార్డులకు ఎక్కనట్లయితే, ఏ ఇతర సమస్యలు ఉన్నా లిఖితపూర్వకంగా దరఖాస్తు చేస్తే పరిశీలించి పరిష్కరించనున్నట్లు తహసీల్దార్లు తెలిపారు. దేవరుప్పుల మండలంలో 3న గొల్లపల్లి పాఠశాల, 4న మన్‌పహాడ్ పాఠశాల, 5న రామరాజుపల్లి పాఠశాల, 6న నీర్మాల రైతువేదిక, 9న సింగరాజుపల్లి పాఠశాల, 10న మాదాపురం పాఠశాల, 11న ధర్మాపురం పాఠశాల, 12 కోలుకొండ రైతువేదిక, 13న చౌడూరు పాఠశాల, 16 కడవెండి రైతువేదిక, 17న చినమడూరు గ్రామ పంచాయతీ, 18న పెదమడూరు రైతువేదిక, 19న దేవరుప్పుల రైతువేదికలో ఈ సదస్సులు ఉంటాయని దేవరుప్పుల తహసీల్దార్ ఆండాళ్ వివరించారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: 3న నర్సాపూర్, 4న అబ్దుల్‌నాగారం, 5న బొంతగట్టునాగారం, 6న అంకుషాపూర్, 9న సోలిపురం, 10న పోతారం, 11న అక్కరాజుపల్లి, 12న తరిగొప్పుల మండలకేంద్రంలో నిర్వహించనున్నారు. రైతువేదికల్లో ఉదయం 9గంటల నుంచి సాయంతం 4గంటల వరకు నిర్వహించనున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీటీ రామారావు శనివారం ఓ ప్రకటనలో కోరారు.

ఆడపిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలి

డీఈవో భోజన్న సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

లింగాలఘనపురం, మే 31: ఆడ పిల్లలు దేశ భవిష్యత్తును నిర్ణయించే స్థాయికి ఎదగాలని డీఈవో భోజన్న అన్నారు. జిల్లాలోని కేజీబీవీ, మోడల్‌స్కూల్, సాంఘిక సంక్షేమశాఖ, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు నెల్లుట్ల హైస్కూల్‌లో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన శనివారం పాల్గొని మాట్లాడారు. బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందన్నారు. పాఠశాలల్లో చదువుతోపాటు మానవతా విలువలనూ నేర్పించాలన్నారు. పిల్లలకు వ్యక్తిగత శుభ్రత, శారీరక పెరుగుదల మార్పులు, దాని పర్యవసానాల గురించి వివరించాలని సూచించారు. ఉపాధ్యాయులు పేరెంట్స్‌తో సమావేశాలను ఏర్పాటు చేసి పర్సనల్ విషయాల గురించి చర్చించాలన్నారు. సైబర్ ట్రాఫికింగ్ అనేది వేగంగా వ్యాప్తి చెందుతున్న నేర పూరిత కార్యక్రమమని తెలిపారు. సెల్ అనేది నిత్యజీవితంలో భాగమైందని, వీటి వల్ల జరిగే నష్టాల గురించి వివరించాలన్నారు. జీసీడీవో గౌసియాబేగం, చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ ఆంథోనీరెడ్డి పాల్గొన్నారు.

యువత చెడు అలవాట్లు వీడాలి

పోలీసు జాగృతి బృందం ప్రదర్శనలు

దేవరుప్పుల, మే 31: యువత గంజాయి, గుట్కా, మద్యం వంటి చెడు అలవాట్లకు స్వస్తి పలికి గ్రామాభివృద్ధికి పాటు పడాలని ట్రైనీ ఎస్సై రాజేందర్ అన్నారు. చౌడూరు గ్రామంలో పోలీస్ జాగృతి ఆధ్వర్యంలో గ్రామస్తులను చైతన్యపరిచే కార్యక్రమం శనివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుపై దృష్టి పెట్టాలని, చెడు అలవాట్లకు బానిసైతే జీవితాంతం బాధపడాల్సి వస్తుందని తెలిపారు. గ్రామస్తులు కులాలు, మతాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని, మూఢ నమ్మకాలను నమ్మొద్దన్నారు. అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు. పోలీసు జాగృతి టీమ్ లీడర్ రామారావు ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరిచేలా సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించి ఆలోచింపజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-337056

PLOT FOR SALE

★Hnk గోపాలపూర్ భద్రకాళి కాలనీ రోడ్ నెంబర్ 2 లో తస్ట్ ఫేసింగ్ 300 స్క్వేర్ యార్డ్స్ 30 ఫీట్ల రోడ్డు మంచి వాస్తు క్లియర్ టైటిల్ గల ప్లాటు అమ్మబడును No Brokers cont : 8790501225 and 99499 12347.
NTW-337079

★ మడికొండ to రాంపూర్ HYD హైవే కపిల్‌పుడ్స్ ఎదురుగా 1210 గజాల రిజిష్టర్డ్ మరియు నాలా కన్వర్జేషన్ గల ప్లాటు అమ్మబడును. సంప్ర: 9346434041.
NTW-4105

కిరాయికి ఇవ్వబడును

★ వరంగల్ శివనగర్ (పద్మశాలి కళ్యాణ మండపం దగ్గర 2 పోర్షన్ (2 బెడ్ రూమ్‌లు+కిచెన్+హా) ఇల్లు కిరాయికి ఇవ్వబడును. విశాలమైన ప్లేస్ కూడా కలిగి ఉన్నది. సంప్ర: సెల్: 9492180497.
NTW-000

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WATER PROOFING

★శ్రీ వెంకటేశ్వర వాటర్ ప్రూఫింగ్: వాటర్ లీకేజీ టెక్నిషియన్ నిర్ధారించి చేయబడును. ఓల్డ్ & న్యూ బిల్డింగ్ సొల్యూషన్స్- SS కన్స్ట్రక్షన్స్, Wgl.ప్రో, శ్రీకాంత్ 9014012652.
NTW-336940

WANTED

jobs Apply Now!

★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్